APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



లోకేష్‌పై కొడాలి నాని ఆగ్రహం


2లో

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 62 గురువారం 19 2026 పేజీలు 8 వెల- 5 రూ

చెక్ బౌన్స్ కేసు..

బండ్ల గణేష్ కి ఏడాది జైలు


2లో



ట్రంప్‌ను హత్తుకున్న జిన్‌పింగ్..

చైనాకు ఎన్విడియా చిప్స్ బంద్

- విమానాశ్రయంలో అమెరికా అధ్యక్షుడిని హత్తుకున్న చైనా అధినేత
- ఎపెక్ సమావేశాల నేపథ్యంలో ఆసక్తికర పరిణామాలు
- రేపు ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ కీలక భేటీ
- షెంజెన్‌కు చేరుకున్న జపాన్ ప్రధాని సనేయి టకాయిచి

8లో

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం

- ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణలిలి
- విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలులిలి
- ఎస్సీలకు అసెంబ్లీ స్పీకర్, కేబినెట్‌లో రాజకీయ ప్రాధాన్యతలిలి
- ఉస్మానియా వర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీ పదవిలిలి
- అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ కీలక పదవులు
- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యతలిలి
- సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా కేటాయింపులిలి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్
- రెసిడెన్షియల్ స్కూళ్లపై కమిటీ ప్రశంసలు
- ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీతో సీఎం సమావేశం



హైదరాబాద్, నీలగిరి వార్త ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణను తాము అమలు చేసి చూపించామని చెప్పారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.

పంచాయతీ ఎన్నికలు.. ఎంపీ అవినాశ్‌రెడ్డిపై నిఘా పెట్టిన పోలీసు

అసెంబ్లీ స్పీకర్, కేబినెట్ మంత్రులుగా దళితులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీగా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ ఎస్సీ, ఎస్టీలకు వీసీ పదవులు కట్టబెడుతున్నామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీల కోసమే వినియోగిస్తున్నామని తెలిపారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు నేపథ్యంలో రేవంత్ సర్కార్‌ను ఫగ్గన్ సింగ్ కులస్తే కమిటీ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,

ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తోపాటు కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మీ మాటలు, మీరు చేసిన సాయమే నాకు స్ఫూర్తి..

కేటీఆర్‌తో చంద్రకాంత్ సాగర్..

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రకాంత్ సాగర్
- చంద్రకాంత్ సాగర్‌తో ఆత్మీయంగా మాట్లాడి భోజనం చేసిన కేటీఆర్‌లిలి
- స్వయంకృషి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- మీ ప్రోత్సాహం, సహకారమే నా ఎదుగుదలకు కారణంలిలి
- 90 శాతం వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా ఎదిగిన వైనంలిలి
- కోటి రూపాయల టర్నోవర్ సాధించే స్థాయికి చేరుకున్న చంద్రకాంత్ సాగర్
- దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తపై కేటీఆర్ ప్రశంసలు
- గతంలో పరిశ్రమ అభివృద్ధికి అండగా నిలిచిన కేటీఆర్



ఢిల్లీ, నీలగిరి వార్త

ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చంద్రకాంత్ సాగర్ బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ సాగర్‌తో కేటీఆర్ ఆత్మీయంగా మాట్లాడుకుంటూ కలిసి భోజనం చేశారు. అనంతరం చంద్రకాంత్ సాగర్ స్థాపించిన స్వయంకృషి ఫౌండేషన్ లోగోను కేటీఆర్ ఆవిష్కరించారు. ఉద్యోగం చేయడం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని మీరు చెప్పిన మాటలు, చేసిన సాయమే నాకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా కేటీఆర్‌తో చంద్రకాంత్ సాగర్ అన్నారు. మీరే నా బ్యాక్ బోన్..

90 శాతం అంగవైకల్యంతో ఉన్న నేను కోటి రూపాయల టర్నోవర్ చేసే స్థాయికి ఎదిగానన్నారు. 90 శాతం వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా ఎదిగి.. పలువురు దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్న చంద్రకాంత్ సాగర్‌ను కేటీఆర్ మనస్ఫూర్తిగా అభినందించారు. కేటీఆర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చంద్రకాంత్ సాగర్‌కు అండగా నిలిచి పరిశ్రమ అభివృద్ధికి సహకరించారని తెలిసిందే.

ఇజ్రాయెల్‌తో భారత్ కీలక ఒప్పందం

- రూ.1,976.40 కోట్లతో ఒప్పందంలిలి
- ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రక్షణ శాఖ డీల్
- బరాక్ క్షిపణి వ్యవస్థలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్
- పాత సాంకేతికతకు స్వస్తి.. కొత్త విడిభాగాల ఏర్పాటు
- శత్రు క్షిపణులు, గగనతల దాడులను సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలులిలి
- భారత యుద్ధనౌకల రక్షణ సామర్థ్యం మరింత పటిష్టం



ఢిల్లీ,నీలగిరి వార్త భారత నావికాదళానికి చెందిన బరాక్ పాయింట్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ ఆధునికీకరణ కోసం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌తో రూ.1,976.40 కోట్ల కీలక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. బుధవారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందంపై ఇరుదేశాలకు చెందిన అధికా రులు సంతకాలు చేశారు. దీంతో భారత నావికా దళ యుద్ధనౌకలపై ఉన్న బరాక్ క్షిపణి వ్యవస్థల్లోని హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను సమగ్రంగా ఆధునికీకరిస్తారు. పాత సాంకేతికత స్థానంలో కొత్త విడిభాగాలను అమర్చే అబోలెసెన్స్ మేనేజ్‌మెంట్ ప్రక్రియను కూడా ఈ ఒప్పందంలో భాగంగా నిర్వహి స్తారు. ఈ అప్‌గ్రేడ్ ద్వారా శత్రు దేశాల క్షిపణులు, ఇతర గగనతల దాడుల నుంచి భారత యుద్ధ నౌకలకు మరింత బలమైన, ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల రక్షణ సామర్థ్యం లభిస్తుంది.

బరాక్ క్షిపణి వ్యవస్థ అనేది యుద్ధ నౌకల పైనుంచి గగనతల ముప్పులను సమర్థవంతంగా అడ్డుకునే ఓ కీలకమైన రక్షణ కవచం. ఈ ఒప్పందంతో నావికాదళ సామర్థ్యం మరింత పటిష్టం అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

చెక్ బౌన్స్ కేసు.. బండ్ల గణేష్ కి ఏడాది జైలు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కు న్యాయస్థానంలో మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ఏడాది సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 95 లక్షల భారీ జరిమానా విధిస్తూ ఒంగోలు కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి గుంటూరు జిల్లా ముప్పాళ్ల గ్రామానికి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి, బండ్ల గణేష్ తన నిర్మాణ సంస్థ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ పేరిట రూ. 95 లక్షల విలువైన చెక్కును ఇవ్వడం జరిగింది.

అయితే బ్యాంక్ ఖాతాలో సరిపడా నగదు లేకపోవడంతో ఆ చెక్ బౌన్స్ అయ్యింది. డబ్బుల చెల్లింపు విషయంలో సరైన స్పందన లేకపోవడంతో బాధితుడు ఒంగోలు కోర్టును ఆశ్రయించాడు. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ జరిపిన న్యాయస్థానం, ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం నేరం రుజువు కావడంతో బండ్ల గణేష్‌ను దోషిగా తేల్చింది. ఏడాది జైలు శిక్ష, రూ. 95 లక్షల జరిమానాతో పాటు.. కేసు విచారణ నిమిత్తం బాధితుడికి అయిన కోర్టు ఖర్చులను కూడా ఆయనే పూర్తిగా భరించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

కాగా, ఈ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు బండ్ల గణేష్‌కు నెల రోజుల గడువు లభించినట్లు సమాచారం. గతంలోనూ 2017లో దర్శకుడు వక్కంతం వంశీకి సంబంధించిన వ్యవహారంతో సహా పలు చెక్ బౌన్స్ కేసుల్లో బండ్ల గణేష్‌కు కోర్టులు శిక్షలు విధించగా, ఆయన హైకోర్టుల్లో అప్పీల్‌కు వెళ్లాడు. తాజాగా ఒంగోలు కోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి టాలీవుడ్ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టాలీవుడ్ సినిమాలు

ఇక కోర్టు తీర్పుపై బండ్ల గణేష్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థలపై నాకు అపారమైన గౌరవం ఉంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వ్యవస్థకు ఒక ప్రత్యేకమైన గౌరవం, బాధ్యత ఉన్నాయి. జిల్లా కోర్టు నుంచి హైకోర్టు, అక్కడి నుంచి సుప్రీంకోర్టు వరకు న్యాయం కోరేందుకు రాజ్యాంగం మనకు అవకాశం కల్పించింది. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసంతో, చట్టాన్ని గౌరవిస్తూ ముందుకు సాగడమే నా నమ్మకం' అంటూ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

పులివెందులలో నామినేషన్ల అడ్డగింతపై హైకోర్టు ఆగ్రహం



వైఎస్సార్‌జిల్లా: పులివెందులలో నామినేషన్ల అడ్డగింతపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దగ్గరుండి అభ్యర్థులతో నామినేషన్ వేయించాలని ఎస్పీకి ఆదేశాలు జారీ చేసింది. పంచాయతీ ఎన్నికల నామినేషన్లలో అక్రమాలపై వైఎస్సార్‌సీపీ హైకోర్టును ఆశ్రయించింది. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి, చక్రాయపేటల్లో అరాచకంపై పిర్యాదు చేసింది. అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని కోర్టుకు విన్నవించింది. రెండు మండలాల్లో 21 గ్రామ పంచాయతీల్లో అడ్డుకున్నారని కోర్టుకు తెలిపింది. వైఎస్సార్‌సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు స్పందించింది. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆ 21 గ్రామాల్లో దగ్గరుండి నామినేషన్లు వేయించాలని హై కోర్టు ఆదేశించింది.

నిజాంపేట్‌లో కల్తీ మద్యం దందా.. లిక్కర్ మార్ట్ యజమాని అరెస్ట్

హైదరాబాద్, నవంబర్18: నగరంలోని నిజాంపేట్‌లో కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్న లిక్కర్ మార్ట్ యజమాని గంధం ప్రవీణ్ గౌడ్‌ను ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి నకిలీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు ప్రవీణ్ గౌడ్‌తోపాటు స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం బాటిళ్లను నిజాంపేట ఎక్సైజ్ స్టేషన్‌లో డీటీఎఫ్ అధికారులు అప్పగించారు.లిక్కర్ మార్ట్‌ను సీజ్ చేశారు. కొంతకాలంగా ప్రవీణ్ గౌడ్ కల్తీ మద్యం విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు గుర్తించారు. ఖరీదైన మద్యం బాటిళ్ల మూతలు తీసి.. అందులో కొంత మద్యాన్ని తొలగించి అతడు నీరు, చీప్ లిక్కర్ కలుపుతున్నట్లు కనుగొన్నారు. ఇలా అసలు మద్యానికి బదులుగా నాసిరకం మద్యం విక్రయిస్తున్నాడని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ప్రీమియం, మీడియం బ్రాండ్ మద్యం బాటిళ్లే లక్ష్యంగా ప్రవీణ్ గౌడ్ ఈ కల్తీ దందా నిర్వహిస్తున్నాడని ఎక్సైజ్ డీటీఎఫ్ అధికారులు వివరించారు.

ఏలూరు జిల్లాలో పెద్దపులి కలకలం..

డ్రోన్ కెమెరాలకు చిక్కిన పులి జాడ!



ఏలూరు, నవంబరు 18: ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. ముసునూరు మండలం రమణక్కపేట అటవీ ప్రాంతంలోని కొండగట్టుపై సేదతీరుతున్న పెద్దపులిని ప్రత్యేక రెస్క్యూ బృందం డ్రోన్ కెమెరాల సాయంతో గుర్తించింది. పగటిపూట విశ్రాంతి తీసుకుంటూ, రాత్రి వేళల్లో సంచరించడం పెద్దపులుల సహజ లక్షణమని ఫారెస్ట్ రేంజర్ తెలిపారు. పులి కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. గతంలో పులి మెడకు అమర్చిన జీపీఎస్ ట్రాకింగ్ కాలర్ సాయంతో దాని కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారు.

అరకులోయలో యువతి అనుమానాస్పద మృతి

అల్లూరి జిల్లా, నవంబరు 18 : అల్లూరి జిల్లాలోని అరకులోయలో యువతి అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. చొంపి జంక్షన్ సమీపంలోని హైవే బ్రిడ్జి కింద వాగులో యువతి మృతదేహం లభ్యమైంది. మృతురాలిని డుంబ్రిగుడ మండలం గుంటగన్నెల గ్రామానికి చెందిన ఐటీఐ విద్యార్థిని మీనా (20)గా గుర్తించారు. యువతి ముఖంపై తీవ్ర గాయాలు ఉండటంతో, ఆమెను కొట్టి హత్య చేసి వాగులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యువతిది అనుమానాస్పద మృతిగా అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేతలకు అవినాష్ రెడ్డి సవాల్



వైఎస్సార్ జిల్లా: కడప జిల్లాలో రాజకీయ ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైఎస్సార్సీపీ జిల్లా రైతు అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డిపై టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని వైఎస్సార్సీపీ ఆరోపించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రసాద్ రెడ్డి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రిమ్స్‌కు చేరుకుని ఆయనను పరామర్శించారు. దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇతర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను కూడా ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలన సరిగా లేకపోవడంతో ఓడిపోతామనే భయంతోనే దాడులకు దిగుతున్నారని విమర్శించారు. కడప జిల్లాలో పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలపై ఇష్టానుసారంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దాడులు చేయడం కాకుండా, నామినేషన్లు వేసి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తేల్చుకోవాలని టీడీపీ నేతలకు అవినాష్ రెడ్డి సవాల్ విసిరారు.

ట్రంప్‌ను హత్తుకున్న జిన్‌పింగ్..

చైనాకు ఎన్విడియా చిప్స్ బంద్



షెంజెన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ప్రస్తుతం ఆసియా పర్యటనలో ఉన్నారు. ఇవాళ ఆయన చైనాలోని షెంజెన్ చేరుకున్నారు. అక్కడ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్.. ట్రంప్‌కు స్వాగతం పలికారు. విమానం దిగిన తర్వాత ట్రంప్‌ను జిన్‌పింగ్ హత్తుకున్నారు. ట్రంప్ రాక సందర్భంగా రెడ్‌కార్పెట్ పరిచారు. ఇదే సంవత్సరం జిన్ పింగ్ అమెరికాలో టూర్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో వాషింగ్టన్‌లో విమానాశ్రయానికి వెళ్లి ట్రంప్ స్వాగతం పలికారు. అయితే ఎపెక్ సమావేశాల్లో పాల్గొనేందుకు ట్రంప్ షెంజెన్ చేరుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి రేపు ముగ్గురు సమావేశంకానున్నారు. జపాన్ ప్రధాని సనేయి టకాయిచి కూడా షెంజెన్ చేరుకున్నారు. తొలిసారి ఆమె చైనాలో పర్యటిస్తున్నారు. తైవాన్ అంశంలో ఈ రెండు దేశాల మధ్య ఇటీవల మాటల యుద్ధం సాగింది.మరో వైపు అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన ఏఐ చిప్స్ సరఫరాను చైనాకు నిలిపివేసింది. చైనా మహిళతో రిలేషన్‌లో ఉన్నట్లు చెప్పిన ఎన్విడియా సీఈవో జేన్సన్ హువాంగ్ కొన్ని రోజుల క్రితం ఆ కంపెనీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అలిస్ హువాంగ్ వ్యాపారి కాదు అని, ఆమెకు చైనా ఇంటెలిజెన్స్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. అయితే చిప్స్ తయారీలో నెంబర్ వన్ అయిన ఎన్విడియా.. తన కంపెనీ ఉత్పత్తులను చైనాకు అమ్మరాదు అని నిర్ణయించింది.

పులివెందులలో ఉద్రిక్తత..

పలుచోట్ల వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు



కడప, నవంబర్ 18: జిల్లాలోని పులివెందుల నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల నేపథ్యంలోనే పలు ప్రాంతాల్లో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ప్రధానంగా చక్రాయపేట, వేంపల్లి, వేముల మండలాల్లో గొడవలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల ఇరువర్గాల మధ్య వాగ్వాదాలు తీవ్రరూపం దాల్చి ఏకంగా దాడులకు దారితీసినట్లు తెలుస్తోంది.చక్రాయపేట మండలం సురభి నాగులగుట్టపల్లిలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుకుంది. ఇరువర్గాలు రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు వేముల మండల కేంద్రంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. వేంపల్లెలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ నేత సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన జనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రోడ్డుపై బైఠాయించి వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నాకు దిగారు. పులివెందుల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘర్షణలు జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

లోకేష్‌పై కొడాలి నాని ఆగ్రహం



గుడివాడ: విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.9,600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిల గురించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రశ్నిస్తే, మంత్రి నారా లోకేష్ ఇప్పటికే చెల్లించామని పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. బకాయిలను చెల్లించకుండా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, దీంతో పేద విద్యార్థులు చదువులు కొనసాగించలేక మధ్యలోనే విద్యకు దూరమయ్యే దుస్థితి ఏర్పడిందని ఆయన ధ్వజమెత్తారు. గుడివాడలో ఆయన మాట్లాడిన వీడియోను ఆయన మీడియాకు విడుదల చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థులకు అందాల్సిన విద్యాదీవెన,

ఏడాదికి ఒకసారి వసతిదీవెన నిధులను క్రమం తప్పకుండా విడుదల చేశామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ కారణంగా చివరి త్రైమాసికానికి సంబంధించిన బకాయిలు మాత్రమే మిగిలాయని, అంతేకాకుండా గతంలో 2014--19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం వదిలివెళ్లిన సుమారు రూ.2 వేల కోట్ల బకాయిలను సైతం జగన్ ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థుల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.

వైఎస్ భారతిని తిడితే ఎందుకు ఖండించడం లేదు?

సోషల్ మీడియా వేదికగా జనసేనకు చెందిన సైకోలు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై, ముఖ్యంగా వైఎస్ భారతిపై అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దాడులకు దిగుతుంటే చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? తన భార్యను అవమానించారని గతంలో గుక్కపట్టి ఏడ్చిన చంద్రబాబు, తన తల్లిని దూషించారని ఆవేదన వ్యక్తం చేసిన లోకేష్.. నేడు వైఎస్ భారతిపై ఇంతటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు? మహిళలపై జరిగే అవమానాలను రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన బాధ్యత లేదా? జనసేనకు చెందిన వ్యక్తులు చేస్తున్న ఈ నీచమైన వ్యాఖ్యలను కూటమి నాయకులు ఎందుకు ఖండించడం లేదు? వారి మౌనం వారి రాజకీయ సంస్కారాన్ని తెలియజేస్తోంది.

మీ మంచికే చెప్తున్నా, రాజీనామా చేసి ఎక్కడికైనా పారిపోండి

ఎన్నికల స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరిగితే వైఎస్సార్‌సీపీదే విజయం

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే ధైర్యం చంద్రబాబు ప్రభుత్వానికి లేదని ఇప్పటికే అనేక ఘటనలు నిరూపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ బలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి రాయలసీమ నుంచి పల్నాడు వరకు సుమారు 17 మున్సిపాలిటీల్లో, అనేక జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోలీసులను,

విశ్వాసం ఏకాగ్రత ఉంటే విజయం మీదే - రాజేంద్రప్రసాద్..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ బుధవారం మందమర్రి ఏరియాలో పర్యటించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సన్మానించారు. సింగరేణి హై స్కూల్ పాఠశాలను సందర్శించిన రాజేంద్రప్రసాద్ అనంతరం విద్యార్థులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో విజయం సాధించడానికి విశ్వాసం, ఏకాగ్రత ఉంటే విజయం తమదే అవుతుందని అన్నారు. కష్టంగా కాకుండా ఇష్టంగా చదుకోవాలని క్రమశిక్షణ, పట్టుదల, ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయాన్ని అందుకోవాలని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెరిగేలా భవిష్యత్తుకు ఉపయోగపడే పలు విలువైన సూచనలు చేశారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను ఆంగ్లం, హిందీ, తెలుగు భాషల్లో సిద్ధహస్తులను చేయాలని అన్ని భాషలో విద్యార్థులకు తప్పనిసరిగా పూర్తి పట్టు ఉండేలా విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు గణితంలో కూడా చురుకుదనాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతి విద్యార్థి ఏదైనా విషయాన్ని పట్టుదలతో నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని మార్గనిర్దేశం చేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం స్కూల్ బస్సులు ఇప్పటికే వచ్చాయని, అతి త్వరలోనే విద్యార్థులకు బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ బోర్డులు, ఆధునిక కంప్యూటర్లు త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్ అశోక్ మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమవంతుగా సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమంలో తన పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి ఎల్. ప్రసాద్, ఏ.జీఎం ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, డి.జిఎం పర్సనల్ సిహెచ్.అశోక్, కేకే ఓ.సి ప్రాజెక్ట్ అధికారి, రాంబాబు, డీ.జీఎం ఐ.డి కిరణ్ కుమార్, పర్చేస్ ఆఫీసర్, బాబు, ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేటలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:సిద్దిపేటలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గ బహిరంగ సభ అబ్జర్వర్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, ప్రజల సమీకరణ, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై నాయకులతో చర్చిం చారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. సిద్దిపేటలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం, కామారెడ్డి పట్టణం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు తరలివచ్చేలా సమన్వయంతో పనిచేయా లని కోరారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని, పార్టీ ఇచ్చే పిలుపునకు స్పందిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ నాయకులు ప్రజలకు సభ ప్రాధాన్యతను వివరించి, భారీ జనసమీకరణతో సిద్దిపేట బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిద్దిపేటలో నిర్వహిం చనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, పీసీసీ జనరల్ సెక్రటరీ, జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట.. కొత్త లబ్ధిదారులకు పెన్షన్ కానుక..!!

అర్హుల గడపకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తాం..

ప్రతి నిరుపేదకు అండగా ప్రజా ప్రభుత్వం..

నవంబర్ 19న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ

రామగుండం అభివృద్ధికి రూ.1,000 కోట్లతో పనులు..

నియోజకవర్గంలో అర్హులందరికి పెన్షన్లు అందిస్తాం.. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్..

నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 18 :గోదావరిఖని: ఎన్నో రోజులుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. కొత్తగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. బుధవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు ఆయన ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంజూరు పత్రాలు పొందిన వారందరి బ్యాంకు ఖాతాల్లో నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సాయంత్రంలోపు పెన్షన్ నగదు జమ అవుతుందని వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన అప్పులను చెల్లిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నామని వివరించారు.

అలాగే సహజ మరణం సంభవించిన సందర్భంలోనూ బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించే లక్ష్యంతో ప్రభుత్వం రూ.3,000 కోట్లతో ప్రత్యేక బీమా పథకాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

అభివృద్ధి పనులకు భారీగా నిధులు

రామగుండం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. గోదావరిఖనిలో రూ.12.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల



నిర్మాణం చేపడుతున్నామని, రూ.40 కోట్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.


ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంతో పాటు, రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా..!!

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి..

నవంబర్ 19 నుంచి గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక క్యాంపులు..

రేషన్ కార్డు లేని కుటుంబాలకూ నమోదు అవకాశం..



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :నవంబర్ 18:ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.బుధవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పథకం అమలులో భాగంగా నిర్వహించనున్న ప్రత్యేక క్యాంపులపై ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకం ద్వారా కుటుంబంలోని సంపాదించే సభ్యునికి బీమా రక్షణ కల్పించి, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించనున్నట్లు వివరించారు.జిల్లాలోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. క్యాంపుల తేదీలు, ప్రదేశాలను ముందుగానే ప్రజలకు తెలియజేసి దప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా హెల్ప్‌డెస్క్‌లు, అవసరమైన కౌంటర్లు, తాగునీరు, కుర్చీలు, విద్యుత్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.



కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు అర్హులని వివరించారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా వయస్సును నిర్ధారిస్తారని పేర్కొన్నారు.ఆహార భద్రత కార్డు ఉన్న కుటుంబాలు మీ సేవ ద్వారా రేషన్ కార్డు నంబర్ ఆధారంగా ముందుగా నమోదైన దరఖాస్తు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని కుటుంబాలు సైతం ఖాళీ దరఖాస్తు ఫారం ద్వారా కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. బీమాదారుని ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు, మొబైల్ నంబర్, నామినీ వివరాలతో దరఖాస్తు సమర్పించవచ్చని వివరించారు.నమోదు ప్రక్రియలో వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు ప్రత్యేక సహాయం అందించాలని అధికారులకు సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన ఆహార భద్రత కార్డుదారులు సైతం సమీప క్యాంపుల్లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు లేని సందర్భంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారి ధ్రువీకరణతో వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ క్యాంపు నుంచి వెనక్కి పంపించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రోజు నమోదైన దరఖాస్తుల వివరాలను సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతి ఇంటికీ పథకం వివరాలు చేరేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శ్రీమాల, ఈడీఎం కవిత, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూంపల్లి-లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలి

కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి కి భూంపల్లి గ్రామస్తుల వినతి పత్రం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సు ఆపే విధంగా చొరవ చూపుతానని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి హామీ ఇచ్చారు.
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి- లింగంపల్లి స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపాలని కోరుతూ భూంపల్లి గ్రామ పాలకవర్గం. గ్రామ ప్రజలు ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఉన్న భూంపల్లి లింగంపల్లి జనగాం కరట్లపల్లి తిమ్మజివాడి తుక్కుజివాడి గ్రామాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారని భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి ను కోరారు. పల్లె వెలుగు బస్సులు కూడా కామారెడ్డి నుండి బాన్సువాడకు – బాన్సువాడ నుండి కామారెడ్డి కి వెళ్లే ఆర్టీసీ బస్సులు కూడా స్టేజీల వద్ద ఆపడం లేదని గత రెండు వారాలుగా కామారెడ్డి



ఆర్టీసీ డిఎం దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా పల్లె వెలుగు బస్సులు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులను లింగంపల్లి స్టేజి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు కోరారు. కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి సానుకూలంగా స్పందించి పల్లె వెలుగు బస్సు ఎక్స్ ప్రెస్ బస్సు లింగంపల్లి స్టేజి వద్ద ఆపే విధంగా చొరవ చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 21 న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా

తెలంగాణ ముదిరాజ్ 12వ వార్షికోత్సవ మహాసభ.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ముదిరాజ్ కుల బంధువులకు నమస్కారాలు నవంబర్ 21, 11, 2026 శనివారం రోజు న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవం, ఏను మాముల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తవిటి వీరమల్లు ఆధ్వర్యంలో గోడపత్రిక కరపత్రాలు ఆవిష్కరణ, జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు బయ్య స్వామి ఉపాధ్యక్షులు బిల్లా శివ పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏనుమాముల ముదిరాజ్ సంఘం కార్యదర్శి నీరటి సురేష్ కుమార్ గోల్కొండ భద్రయ్య ఆబ్బరిబోయిన కుమారు బోడ కుమారు అల్లి వెంకన్న ఉడుత రంజిత్ పెసరు ప్రకాష్ మేకల కుమారు రాసమల్ల కుమారు సంగారవేయిన రాజు యట వీరన్న మంద విజేందర్ పోలవైన సారంగపాణి గంగన్న కూరాకుల రాజు కొడిమాల కుమారు జంగిటి చిరంజీవి బోడ శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

నవంబర్ 29న వరంగల్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో

ఉర్సు ఉపరోనీ కుంట మంకీ ఫుడ్ కోర్ట్ లో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ఈనెల 29వ తారీఖున వరంగల్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఉర్సు ఉప్పరోని కుంట వద్ద గల మంకీ ఫుడ్ కోర్టులో తలపెట్టిన కార్తీక మాసపు వనభోజన కార్యక్రమంలో ప్రతి కురుమ కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్ల రవి అన్నారు బుధవారం రోజున కరీమాబాద్ శ్రీ బీ రన్న స్వామి దేవాలయంలో జరిగిన సమావేశానికి సభఅధ్యక్షత వహించి మరుపల్ల రవి మాట్లాడినారు కన్వీనర్ మరుపల్ల రవి మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని కార్తీక మాస భోజనాలు కలిసి భోజనం చేయడమే కాకుండా కుటుంబ బంధాలను కుల సంఘాల ఐక్యతను సోదర భావాన్ని పెంపొందిస్తూ పకృతిని ఆరాధించే గొప్ప సాంప్రదాయం అన్నారు ఉసిరి చెట్టు కింద పూజలు నిర్వహించిన చో మనకు శుభాలు కలుగుతాయి అని అన్నారు మహిళలు ఉసిరి చెట్టు కింద పూజలు చేసుకోవచ్చన్నారు ఇట్టి సమావేశంలో కురుమ సంఘం ప్రతినిధులు ఏర కోటేశ్వర్ కోరె సదానందం కోరే నాగరాజు ,జినుక రమేష్, నరిగే లక్ష్మణ్, మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్, మండల కొమురెల్లి, కుండె సదానందం, చీర భరత్, కుమార్ ,కోరె కుమార స్వామి, ఎమ్మే వేణు, కోరె సాంబమూర్తి, కుండె రాజు, కంచ తిరుపతి ఉన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా

చిత్రలేఖన కార్యక్రమంలో చిత్రలేఖన చేస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న.

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం వరంగల్ నందు పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులకు కాలుష్యము–నివారణ అనే అంశముపై చిత్రలేఖన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో సుఫా హై స్కూల్, శారద హై స్కూల్, పూర్ణోదయ హై స్కూల్, రిషి హై స్కూల్, పివీ ఆంధ్ర బాలిక హై స్కూల్, ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్ మట్టవాడ , జి జి హెచ్ ఎస్ హై స్కూల్, లక్ష్మీపురం, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బి శారద , కాజా పాష , రవికుమార్ , సుధాకర్ , ఫర్జానా , ఏ సంధ్య , ఎల్ సౌమ్య , అనీఫా బేగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 100 మంది పాల్గొన్నారు అందరూ ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభ పాటవాలను చిత్రలేఖనంలో చూపించారు.

దోమల నివారణకు ఆధునిక సాంకేతికత వినియోగం.

డ్రోన్ల ద్వారా క్రిమిసంహారక మందుల పిచికారీ ప్రారంభించిన.

కమిషనర్ టి. వెంకన్న.

నగరంలోని 66 డివిజన్లలో దశలవారీగా ప్రత్యేక కార్యాచరణ.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
గ్రేటర్ వరంగల్ నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది. ఇందులో భాగంగా దోమల ఉత్పత్తికి ప్రధాన కేంద్రాలుగా ఉన్న నాలాలు, మురుగునీటి ప్రవాహ ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా క్రిమిసంహారక మందుల పిచికారీ కార్యక్రమాన్ని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న బుధవారం నయీంనగర్‌లోని రాజాజీ నాలా వద్ద ప్రారంభించారు.
ఈ సందర్భంగా డ్రోన్ల ద్వారా జరుగుతున్న మందుల పిచికారీ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. సాధారణంగా పారిశుద్ధ్య సిబ్బంది నేరుగా చేరుకోలేని నాలాల్లోని లోతైన ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో సులభంగా క్రిమిసంహారక మందులను పిచికారీ చేయవచ్చని తెలిపారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో తక్కువ సమయంలో విస్తృత ప్రాంతాల్లో మందుల పిచికారీ చేపట్టడంతో పాటు దోమల ఉత్పత్తిని సమర్థవంతంగా నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.నగరంలోని 66 డివిజన్ల పరిధిలో దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలను సమన్వయంతో మరింత పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, అర్బన్ మలేరియా అధికారి రజిని, సూపర్‌వైజర్ అనిల్, హెల్త్ అసిస్టెంట్లు, మలేరియా విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగం సదస్సు

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి.

ఎన్ఐటీ ఆచార్యులు రాహుల్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో బుధవారం “భవిష్యత్ నిర్వహణ నిపుణులు, వ్యాపార రంగ వృత్తి నిపుణుల సాధికారత” అనే అంశంపై బుధవారం ఒకరోజు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ నిర్వహణ విభాగం ఆచార్యులు డాక్టర్ రాహుల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, నిర్ణయాత్మక సామర్థ్యం, నూతన ఆలోచనా విధానం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మారుతున్న వ్యాపార రంగానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు పాఠ్యాంశ పరిజ్ఞానంతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలపై అవగాహన కల్పించడంలో ఇటువంటి సదస్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.
సదస్సు కన్వీనర్ డాక్టర్ మయూరి శ్రీవాత్సవ, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ స్వామి, డాక్టర్ సాయి చరణ్, డాక్టర్ గిరిప్రసాద్, సురేష్, సోమశేఖర్, ఎంబీఏ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని విస్తరింప చేద్దాం

ధర్మ ప్రచార మండలి గౌరవాధ్యక్షులు గిరిజ మనోహర్ బాబు పిలుపు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. భారతీయ సంస్కృతిలో ప్రధానమైన సనాతన ధర్మాన్ని విస్తరింప చేసేందుకు కంకణ భద్దులం కావాలని ధర్మ ప్రచారమండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రముఖ రచయిత సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహర్ బాబు పిలుపునిచ్చారు. హనుమకొండ లోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపంలో బుధవారం టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కు అనుబంధంగా ఏర్పాటైన ధర్మ ప్రచారమండలి నూతన గౌరవ అధ్యక్షులుగా ఆయన ప్రమాణం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రజల్లో ధార్మిక విలువలు, ఆలయాల ఔన్నత్యం ,భక్తి విశ్వాసాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయం అన్నారు. ఇందులో భాగంగా ధర్మ ప్రచారమండలని విస్తరింపజేసి 16 మంది సభ్యులకు అవకాశం కల్పించడం ఎంతైనా అభినందనీయమని చెప్పారు.నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ టీటీడీ చేపట్టే కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ధార్మిక విలువలను పెంపొందింప చేసేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తామన్నారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సమన్వయకులు రామిరెడ్డి కృష్ణమూర్తి స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా నేలకొండ భాస్కరరావు ప్రధాన కార్యదర్శిగా తిరునగరి నరేందర్ సహాయ కార్యదర్శిగా కనపర్తి రఘువీర్, కోశాధికారిగా గంటా దేవేందర్ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఎస్ వి బి సి పూర్వ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి పివి మదన్మోహన్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని సభ్యులందరిచే ప్రమాణ స్వీకారం చేయించారు
సభ్యులు వీరే..
ధర్మపురి వెంకటరామ నరసయ్య విష్ణుదాస్ మహీధర్ రావు కోడెం శ్రీనివాస్ నాగబండి శివప్రసాద్ కంచ అశోక్ కుమార్ మందాటి రాజు డాక్టర్ గోకారపు రాము , కుంభం రాజు, మహేశ్వరపు రాజు లక్ష్మణరావు సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.

కాంగ్రెస్ పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండించిన వరంగల్ తూర్పు కార్పొరేటర్లు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. బుధవారం ఓసిటీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు బైరబోయిన దామోదర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కొంతమంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌కు మారుతున్నట్లు వస్తున్న వార్తలను వారు ఖండించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోవరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతులు మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్ నవీన్ రాజ్ గారి నాయకత్వంలో పని చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. గత ప్రభుత్వం కేవలం శిలాఫలకాలకే పరిమితమైందని విమర్శించారు.
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వరంగల్ కలెక్టరేట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వరంగల్ బస్టాండ్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.
మాజీ మంత్రి కొండా సురేఖ సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ళీ), సీఎం ఎల్ఓసీ (జవీ ూూజ) లను రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ నియోజకవర్గానికి తెచ్చారని అన్నారు. ఫ్రీ కరెంట్ 2000 మందికి ఇందిరమ్మ ఇళ్లు కట్టుకున్నారని, 3000 మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయించారని అన్నారు. వారి నాయకత్వంలోనే కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, ఎండీ ఫుర్కాన్, బైరబోయిన.ఉమా ఓని. స్వర్ణలత, బసవరాజు కుమార్,ఎలాగం.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.


పెద్దేవం పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం: చిన్నబురయ్య



కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి, తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో కూటమి పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థితో పాటు 14 మంది వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు నామన చిన్నబురయ్య ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా బరిలోకి దిగుతున్నారు. ఈ సందర్భంగా నామన చిన్నబురయ్య విలేకరులతో మాట్లాడుతూ, పెద్దేవం పంచాయతీని అన్ని రంగాల్లోనూ ఆదర్శంగా తీర్చిదిద్ది సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.
రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి టీవీ రామారావుల కూటమి నాయకుల సంపూర్ణ సహకారంతో గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని, కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ అందేలా కృషి చేస్తామని ఆయన భరోసానిచ్చారు. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జనసేన పార్టీ అభ్యర్థులను ప్రజలందరూ ఆశీర్వదించి, అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ఓటర్లను కోరారు. ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేసి అభ్యర్థుల విజయం కోసం ఐక్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి మంత్రాలయాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...

ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బి. సావిత్రిబాయి



మంత్రాలయం నవంబర్ 18 నీలగిరి వార్త
మంత్రాలయం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆఫీసులో సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్లు మొదటి రోజు కావడంతో మొట్టమొదటిగా వి.మురళి కృష్ణ స్వామి ఆయన సతీమణి సర్పంచ్ అభ్యర్థిగా బి.సావిత్రిబాయి బుధవారం రోజున ఉదయం మంత్రాలయం గ్రామపంచాయతీ ఆఫీస్ కు చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కు 11:30 గంటలకు నామినేషన్ కు సంబంధించిన పత్రాలను అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి కృప వల్ల శ్రీ సుబుదేంద్ర తీర్తుల స్వామి వారి ఆశీర్వాదంతో ఈరోజు ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని అందువలన ఈరోజు నామినేషన్ వేయడం జరిగిందని ఆమె అన్నారు. మంత్రాలయం గ్రామ ప్రజలు నన్ను నిండు మనసుతో దీవించి ఆశీర్వదించి గెలిపించాలని వారు ప్రజలను కోరారు. నేను సర్పంచ్ గా గెలిస్తే మంత్రాలయం ప్రజలకు నీటి సమస్య లేకుండా చేస్తానని, అలాగే ఏ సమస్య వచ్చినా ఖచ్చితంగా నెరవేరుస్తానని, మంత్రాలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని మంత్రాలయం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి సేవలు అందిస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ టి. వెంకన్న.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.ఖాజీపేటలో త్వరలో ప్రారంభం కానున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదాల నివారణకు పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. బుధవారం ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ ప్రారంభానికి ముందే అన్ని భద్రతా ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేసి, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు.అనంతరం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రం, అంబేద్కర్ భవన్‌లలో చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనల్లో బల్దియా ఫైర్ సేఫ్టీ అధికారి రాజేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

సామాజిక భద్రతకు పెద్దపీట అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,161 మందికి చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సమాజంలోని పేదలు, నిరుపేదలు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారికి ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.
బుధవారం సాయంత్రం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గ లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్నలతో కలిసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని కొనియాడారు.సామాజిక భద్రత ప్రతి ఒక్కరి హక్కు అనే లక్ష్యంతో ప్రభుత్వం చేయూత పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత వృత్తులపై ఆధారపడిన వారికి ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమన్నారు. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు ఆత్మగౌరవంతో జీవించేందుకు భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు.
గ్రేటర్ వరంగల్ పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 2,161 మంది లబ్ధిదారులకు నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 1,426 మంది వితంతువులు, 478 మంది దివ్యాంగులు, 139 మంది కల్లుగీత కార్మికులు, 5 మంది చేనేత కార్మికులు, 20 మంది అవివాహిత ఒంటరి మహిళలు, 93 మంది వివాహిత ఒంటరి మహిళలు ఉన్నారు.
అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఇన్‌చార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, హనుమకొండ జిల్లా డీఆర్‌డీఏ అధికారి మేన శ్రీను, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.





హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి,జీడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న, తదితరులు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో మహిళలకు అగ్రస్థానం కల్పిస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.
బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన చేయూత పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, తదితరులు హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు అనంతరం లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళల సాధికారత సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతికి చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సానుకూల మార్పులు తీసుకొస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులందరికీ చేయూత పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు ప్రజాప్రతినిధుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అధికార యంత్రాంగమే నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్లు మంజూరు చేసే విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఒకే రోజు 2,698 మందికి పెన్షన్ల మంజూరు పత్రాలు అందించడం ప్రజాపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయని ఎమ్మెల్యే వివరించారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన మిగతా లబ్ధిదారులకు కూడా దశలవారీగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒకేసారి మంజూరు చేయడం సాధ్యం కాదని, అర్హత ఆధారంగా విడతలవారీగా అందిస్తామని స్పష్టం చేశారు. ఇళ్ల స్థలం ఉన్న అర్హులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే విధానాన్ని కూడా వివరించారు. పేదల గృహ అవసరాలను తీర్చేందుకు కొత్తగా టవర్స్ నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు. పెన్షన్ల మంజూరులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.లబ్ధిదారుల నుంచి పెన్షన్ల లేదా ఇతర సంక్షేమ పథకాల మంజూరు కోసం ఎవరైనా ఒక్క రూపాయి డిమాండ్ చేసినా సహించేది లేదని హెచ్చరించారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులైన ప్రజలకు చేరాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన క్యాంపు కార్యాలయానికి లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇప్పటికే పెన్షన్లు మంజూరైన వారితో పాటు ఇంకా అర్హత ఉండి పెన్షన్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్యాంపు కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం లేదా మున్సిపల్ అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజులు ఆలస్యమైనా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్రంలో చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం వేలాదిగా వచ్చిన లబ్ధిదారులతో ఒక పండగ వాతావరణంలా కనిపిస్తుందన్నారు
కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్ల కోసం అనేక దరఖాస్తులు వస్తుంటాయని పేర్కొన్నారు. వారందరికీ పింఛన్లు మంజూరు అవుతుండడంతో లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. పింఛన్ల మంజూరు నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పింఛన్లు కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో సహాయకరంగా నిలుస్తుందన్నారు.కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ దాదాపు పదేళ్లుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు నేడు పెన్షన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తోందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాలనీల్లో మౌలిక వసతులు, మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పేదలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్,ఏనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ఎంతో విలువైనది

ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలి

అదనపు జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఈ అమూల్యమైన హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని అదనపు జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ అన్నారు.బుధవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఓటర్ అక్షరాశ్యత కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు ఓటు హక్కుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. యువత ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకొని, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని, అర్హత సాధించిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఎల్‌సీ నోడల్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, కామారెడ్డి జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జంగంపల్లి పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రేమ మోసాలు, మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి

మూఢనమ్మకాలను వీడి, శాస్త్రీయ ఆలోచనలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బిక్కనూర్ మండలం జంగంపల్లి ఉన్నత పాఠశాలలో కామారెడ్డి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటపాటలు, చక్కటి మాటల ద్వారా విద్యార్థులలో చైతన్యం నింపారు. ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, బాలలపై జరిగే అకృత్యాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై కళాబృందం సభ్యులు సరళంగా వివరించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా వాడాలని, అపరిచితులను నమ్మి మోసపోవద్దని సూచించారు. చిన్న తప్పులు, చెడు అలవాట్లు భవిష్యత్తును దెబ్బతీస్తాయని, తల్లిదండ్రులు, గురువుల మాట వింటూ క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.

మూఢనమ్మకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, వాటి పేరుతో జరిగే మోసాలకు గురికావద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా, హేతుబద్ధంగా, శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా షీ టీమ్స్ పనితీరు, మహిళల రక్షణ, పోక్సో చట్టం, మైనర్లపై జరిగే నేరాలు, వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డబ్ల్యూపీసీ ప్రవీణ వివరించారు. మానవ అక్రమ రవాణా వల్ల కలిగే ప్రమాదాల గురించి పీసీ రాజేందర్ అవగాహన కల్పించారు. ఆపద సమయంలో భయపడకుండా సైబర్ నేరాలకు 1930కు, మాదక ద్రవ్యాల సమాచారానికి 1908కు, మహిళల రక్షణ కోసం షీ టీమ్ నంబర్ 8712686094కు, అత్యవసర సహాయం కోసం డయల్ 112కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషారావు, పీసీ ప్రభాకర్, బిక్కనూర్ ఏఎస్ఐ ఆర్.వి. వెంకట్రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాచారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న సంజయ్ కుమార్ - శోభ దంపతుల అంత్యక్రియలకు

ముఖ్యమంత్రి ఆదేశాలతో అంత్యక్రియలకు ప్రభుత్వ ఖర్చుతో అంత్యక్రియలు.

సంజయ్ కుమార్- శోభ దంపతులకు మృతదేహాలకు నివాళులర్పించిన.

కూడా చైర్మన్ గుండు సుధారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. రంగశాయిపేటలోని అద్దె ఇంట్లో నివాసం ఉంటూ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన సంజయ్ కుమార్ – శోభ దంపతుల మృతదేహాల వద్ద బుధవారం రోజున శాంతినగర్ లోని వారి గృహానికి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యూ ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి వెళ్లి నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ సంజయ్ కుమార్ శోభ దంపతులు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారి దహన సంస్కారాలను (అంత్యక్రియలను) రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని ఆదేశించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. వారి కుటుంబ సభ్యులందరూ మనో ధైర్యంగా ఉండాలని కోరుతూ వారి కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్, ఖిలావరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, ప్రియాంక గాంధీ ఆల్ ఇండియా సంఘటన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బిల్లా శ్రీకాంత్, కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండమీది రాజన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు పూర్ణచందర్, చాంద్ పాషా, పాలకుర్తి సుమన్ గౌడ్, గోదాసి చిన్న తదితరులు పాల్గొని నివాళులు అర్పించినారు.



అతి చిన్న వయసులోనే హైకోర్టు న్యాయవాదిగా చక్రపాణి

క్లిష్టమైన కేసులను సైతం అలవోకగా ఛేదిస్తున్న నేర్పరి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్18: పట్టుదల, అంకితభావం, న్యాయశాస్త్రంపై అపారమైన పట్టు ఉంటే వయసుతో సంబంధం లేకుండా అత్యున్నత విజయాలను సాధించవచ్చని నిరూపిస్తున్నారు హైకోర్టు యువ న్యాయవాది పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీ చక్రపాణి అతి చిన్న వయసులోనే న్యాయవాద వృత్తిని ఎంచుకున్న ఆయన, నేడు ఉన్నత న్యాయస్థానంలో హై కోర్టు ఎన్నో క్లిష్టమైన, కీలకమైన కేసులను సమర్థవంతంగా వాదిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు..


న్యాయవాద వృత్తిలో అద్భుత ప్రతిభ సాధారణంగా న్యాయవాద వృత్తిలో అనుభవం గడించడానికి చాలా ఏళ్లు పడుతుంది.. కానీ పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీ చక్రపాణి తన పదునైన వాదనలతో, చట్టాలపై ఉన్న లోతైన అవగాహనతో అతి తక్కువ కాలంలోనే సీనియర్ న్యాయవాదుల సరసన నిలిచారు.. సివిల్, క్రిమినల్, రాజ్యాంగబద్ధమైన కీలక కేసులలో బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు..

కక్షిదారులకు భరోసా.. యువతకు ఆదర్శం

న్యాయస్థానంలో ఆయన వినిపించే బలమైన వాదనలు ఎందరో కక్షిదారులకు (క్లయింట్స్) కొండంత భరోసానిస్తున్నాయి.. సామాన్యులకు సత్వర న్యాయం అందాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి పట్ల తోటి న్యాయవాదులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. చిన్న వయసులోనే ఇంతటి గొప్ప స్థాయికి చేరుకున్న పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీ చక్రపాణి నేటి యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు..

ఇటీవల విజయం సాధించిన కేసు..

అడ్వకేట్ వి.ఎల్.ఎస్ శ్రీచక్రపాణి న్యాయవాద ప్రతిభను ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు, తెలంగాణ హైకోర్టులో దాఖలైన డబల్యు.పి. నెం.35403 అఫ్ 2026 ప్రత్యేకంగా ప్రస్తావించదగిన కేసుగా నిలుస్తుంది.. సైబర్ నేరానికి సంబంధించిన దర్యాప్తులో భాగంగా ఒక విద్యార్థికి చెందిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఖాతా నిలిపివేయబడింది.. ఆ ఖాతాలోకి అనుమానాస్పద లావాదేవీ ద్వారా రూ.25,000 జమ అయినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.. అయితే, వివాదాస్పద మొత్తం రూ.25,000 మాత్రమే అయినప్పటికీ, మొత్తం బ్యాంకు ఖాతాను స్తంభింపజేయడంతో విద్యార్థి తన ఇతర చట్టబద్ధమైన ఆర్థిక లావాదేవీలను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది.. ఈ నేపథ్యంలో పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్ పుల్లబోట్ల వి.ఎల్.ఎస్ శ్రీచక్రపాణి, వివాదాస్పద మొత్తాన్ని మాత్రమే నిలుపుదల చేసి, మిగిలిన ఖాతా కార్యకలాపాలను కొనసాగించేందుకు అనుమతించాలనే కీలకమైన న్యాయపరమైన అంశాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. ఈ వాదనలకు మద్దతుగా మద్రాస్, కేరళ, తెలంగాణ హైకోర్టులలో వెలువడిన ఐదు న్యాయపూర్వ తీర్పులను ఆధారాలుగా సమర్పించారు.. బ్యాంకు ఖాతాను పూర్తిగా స్తంభింపజేయడం కంటే, దర్యాప్తు ప్రయోజనాలను కాపాడుతూ వివాదాస్పద మొత్తానికే పరిమితి విధించడం సముచితమనే వాదనను సమర్థంగా వినిపించారు.. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశం పిటిషనర్‌కు గణనీయమైన ఉపశమనాన్ని కల్పించింది.. రూ.25,000 మొత్తంపై లియన్ కొనసాగిస్తూ, మిగిలిన లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాను తిరిగి వినియోగించుకునేందుకు అనుమతించాలని సంబంధిత బ్యాంకును హైకోర్టు ఆదేశించింది.. ఈ తీర్పు దర్యాప్తు ప్రయోజనాల పరిరక్షణతో పాటు వ్యక్తుల చట్టబద్ధమైన ఆర్థిక హక్కులను కూడా సమతుల్యం చేయాల్సిన



అవసరాన్ని స్పష్టం చేసింది.. ఈ కేసులో శ్రీచక్రపాణి వినిపించిన వాదనల ప్రాధాన్యత ఇదే..

సుప్రీంకోర్టు స్థాయి న్యాయపరమైన అనుభవం..

శ్రీచక్రపాణి న్యాయవాద ప్రయాణంలో సుప్రీంకోర్టు అనుభవం కూడా ఒక ముఖ్యమైన అంశం.. భారత ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ కార్యాలయంలో ఇంటర్న్‌గా పనిచేసిన సమయంలో అడ్మిషన్ విషయాలపై సంక్షిప్త నోట్లు సిద్ధం చేయడం, బెయిల్ అంశాలు, ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు, మధ్యవర్తిత్వ చట్టానికి సంబంధించిన నిబంధనలపై పరిశోధన చేయడం వంటి బాధ్యతలను నిర్వహించారు.. అలాగే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వద్ద కూడా ఇంటర్న్‌షిప్ ద్వారా న్యాయస్థాన కార్యకలాపాలపై విలువైన అనుభవాన్ని పొందారు.. అనంతరం అడ్వకేట్ ఎం.కె.జలీల్ వద్ద న్యాయవాద వృత్తికి సంబంధించిన అనుభవాన్ని పెంపొందించుకుని, గురుగ్రామ్‌లోని ఏస్ ఏ లా ఆఫీసుస్ సంస్థలో డిస్ప్యూట్ రేసొల్యూషన్ విభాగంలో అసోసియేట్‌గా పనిచేశారు.. ఈ అనుభవాలు వివాద పరిష్కారం, కేసుల పరిశీలన, న్యాయపరమైన వ్యూహరచన వంటి అంశాల్లో ఆయనకు ప్రాయోగిక అవగాహనను అందించాయి..

పరకాల నియోజకవర్గంలో రూ.40.95 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

నూావీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన. చేయూత పింఛన్ల పంపిణీ, ఇందిరా మహిళా డెయిరీ పాల సేకరణ కేంద్రం శంకుస్థాపన.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న.

మంత్రి సీతక్క, ఎంపీ కడియ కావ్య, మాజీ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ డా. సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల నియోజకవర్గంలో రూ.40.95 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు



సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ (సీతక్క) శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియ కావ్య, మాజీ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూావీ



పథకం కింద చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, చేయూత పింఛన్ల పంపిణీ, పరకాలలో ఇందిరా మహిళా డెయిరీ పాల సేకరణ కేంద్రం, కేంద్ర భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట..
అర్హులకు ప్రభుత్వ పథకాల వరం..!

అంతర్గాంలో సంక్షేమ పథకాల జాతర.. అర్హులకు భారీగా లబ్ధి..

349 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు..

394 మందికి నూతన చేయూత పెన్షన్లు..

20 మంది ఆడపడుచులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 18:



పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అంతర్గం మండల కేంద్రంలో నిర్వహించిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొని అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, నూతన చేయూత పెన్షన్లు, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా 349 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, 394 మందికి నూతన చేయూత పెన్షన్లు, 20 మంది ఆడపడుచులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాల కలలను ఇందిరమ్మ ఇళ్ల పథకం సాకారం చేస్తోందని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్లు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా కల్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ ఎస్ అంటే భూ బకాసుర రాష్ట్ర సమితి

సిద్ది పేటకు పట్టిన చీడ, పీడ హరీష్ రావు

హరీష్ రావు కు టీపీసీసీ ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయి కౌంటర్



హైద్రాబాద్ నవంబర్ 18;
బి ఆర్ ఎస్ అంటే భూ బకాసుర రాష్ట్ర సమితి అని,సిద్ది పేటకు పట్టిన చీడ, పీడ హరీష్ రావు అని టీపీసీసీ ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయి తీవ్ర స్థాయి లో విమర్శించారు.గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ
త్వరలో సిద్దిపేట కు హరీష్ రావు చీడ పీడ వదులబోతుందన్నారు.
గా1,సిరిసిల్ల,గా2 సిద్దిపేట కాంగ్రెస్ ఖాతాలోకి రాబోతున్నాయి
హరీష్ రావును ఓడగొట్టేది సిద్దిపేట ప్రజలే సీఎం రేవంత్ రెడ్డి వస్తే మోసాలు,అక్రమాలు, భూ దండాలు బయట పడతాయో అని హరీష్ రావు లబోదిబో అని మొత్తుకుంటుండు సిద్దిపేట లో నిరుపేద కుటుంబాలకు పెన్షన్లు రాకుండా అడ్డుకుంటుండు సిద్దిపేట లో హరీష్ రావు రైతుల భూములు గుంజుకుండు
సిద్ది పేటను నానా గోస పెట్టింది హరీష్ రావు, మాజీ ఝూ వెంకట్ రామిరెడ్డి
20సంవత్సరాలనుండి హరీష్ రావు ఎమ్మెల్యే గా ఉండి సిద్ది పేట ప్రజలకు చేసింది బోడి గుండు మాత్రమే సిద్దిపేట ను రియలేస్టేట్ అడ్డాగా చేసుకొని దండా చేసిండు
మల్లన్న సాగర్ రైతులను హరీష్ రావు బేడీలు వేసి ఇబ్బందులు పెట్టిండు
మల్లన్న సాగర్, కొండపోచమ్మ ,రైతుల గోస హరీష్ రావు కు తగిలింది
తెలుగు రాష్ట్రాలలో హరీష్ రావు లాంటి కన్నింగ్ దొరకడు
2028 అసెంబ్లీ ఎన్నికల్లో హరీష్ రావు తాజా మాజీ సభ్యుడు కావడం ఖాయ మన్నారు. సిద్దిపేటకు పట్టిన చీడ పీడ విరగడం ఖాయం సిద్దిపేట లో అభివృద్ధి కి మరో శఖం మొదలవుతుంది 1983 లో అనంతల మదన్ మోహన్ రావు తర్వాత మళ్ళీ సిద్దిపేట లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందికారు,కమలం కాంగ్రెస్ సునామిలో కోట్టుక పోతుంది వచ్చే ఎన్నికల్లో 153 సీట్లు ఉంటే 177 199 సీట్లు ఉంటే 100 సీట్లు కాంగ్రెస్ గెలవడం ఖాయ మన్నారు.

విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు ముందుకు వచ్చిన కామారెడ్డి జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ సేవలు అభినందనీయం

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త; కామారెడ్డి జిల్లాలోని పాఠశాల విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు ఉచిత దంత వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ మరియు అవసరమైన చికిత్స అందించేందుకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్, కామారెడ్డి శాఖ స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జె. వెంకటి పేర్కొన్నారు. ఈ మేరకు ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కామారెడ్డి జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ ప్రతినిధులతో డాక్టర్ జె. వెంకటి సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు నోటి పరిశుభ్రత, దంత ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. దంత సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్.బి.ఎస్.కె. వైద్య బృందాలతో సమన్వయం చేసుకుంటూ దంత వైద్యుల అసోసియేషన్ సభ్యులు సేవలు అందించడం ద్వారా జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైతం నాణ్యమైన ఉచిత దంత వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సామాజిక బాధ్యతగా పేద, నిరుపేద మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత దంత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కామారెడ్డి శాఖ ప్రతినిధులకు, సభ్యులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరఫున డాక్టర్ జె. వెంకటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని విద్యార్థుల దంత ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇంకెప్పుడు ప్రారంభిస్తారు?

ఐకేపీ, పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం డిమాండ్...



కరీంనగర్ ప్రతినిధి (నీలగిరి వార్త)నవంబర్ 18: జిల్లాలో వరి కోతలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంపై బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పంట కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బుధవారం తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాయిని మల్లేశం మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు నేటికీ రైస్ మిల్లులనుకేటాయించకపోవడం, ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే అధికారులు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతోందని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలించాల్సిన అధికారులు, మిల్లుల కేటాయింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తెరవక పోవడంతో రైతుల నిస్సహాయతను దళారులు ఆసరాగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర కంటే క్వింటాలుకు రూ. 200 నుండి రూ. 300 తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వమే దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ రైతులను గోసపెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా కనబడుతుందన్నారు. ప్రధానంగా ధాన్యం కొనుగోలు విషయాల్లో తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు మా ఊరపు సంపత్ కుమార్ , బూట్ల శ్రీనివాస్ , రామ్ హనుమాన్ నగర్ సర్పంచ్ పిసికా సౌజన్య కృష్ణ కిషోర్, అందే శేఖర్ ,గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, గడ్డం అరుణ్, ఎర్రోజు లక్ష్మణ్ , కొయ్యడ శ్రీనివాస్ , మహేందర్ రెడ్డి , ఓంకార్ యాదవ్, సుద్దాల సతీష్ ,ఎలకపల్లి స్వామి, కందుకూరి ఈశ్వర చారి ,బుడిగ నరేష్ ,పాశం సంపత్ ,తొర్తి సంతోష్ ,వేల్పుల నరేష్, ప్రశాంత్ ,వినయ్, చింతల సంపత్ రెడ్డి, బూరుగు శ్రీనివాసరెడ్డి, కామెర వెంకటేష్, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపిన శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ఆస్పత్రి కార్మికులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలో బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపిన శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ ఆస్పత్రి కార్మికులు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. బాలరాజ్. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మరియు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం పగడ్బందీగా అమలు చేయాలని అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి 1000 పడకలు కేటాయించాలని కలిసవేతనాలు లేక పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారన్నారు. కామారెడ్డి జిల్లా ఆస్పత్రి కి నలుమూలల నుండి పేద మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం రావడం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము వెంటనే జిల్లా ఆసుపత్రికి వేయి పడకల ఆసుపత్రిగా కేటాయించాలని ప్రతీ కార్మికునికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అదేవిధంగా ఆస్పత్రిలో సంఖ్యను పెంచాలని కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆసుపత్రి సిబ్బంది బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ. జిల్లా అధ్యక్షులు బాల్ రాజు, ఏ ఐ టి యు సి కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి.ఎల్. దశరథ్ జిల్లా నాయకులు ఎం ప్రవీణ్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాస్ ఎం డి రఫీక్. సునీత రజిత పద్మ ఎం లక్ష్మి సావిత్రి లావణ్య భాగ్యలక్ష్మి పద్మ వాసవి. అనిత పూజ సుగుణ శ్యామల పాజియా దశరథ్ గంగాధర్ వీరేందర్ స్రవంతి రాజేశ్వర్ అజయ్ కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభివృద్ధి ఊసు లేదు.. బిల్లుల మాట తప్ప

పట్టణంలో చెత్త, డ్రైనేజీ సమస్య తీర్చలేని కౌన్సిల్

గత 10 నెలలుగా విన్నవించినా సమస్య జటిలం తప్ప పరిష్కారం లేదు

సమస్యల పరిష్కారం కోసం కాకుండా బిల్లులు లేపడానికి మున్సిపల్ సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: కామారెడ్డి పట్టణ సర్వసభ్య సమావేశం సందర్భంగా బుధవారం పట్టణంలో నెలకొన్న శానిటైజేషన్ సమస్య పరిష్కారం కోసం బీజేపీ కౌన్సిలర్ లు పట్టుబట్టడం జరిగింది. పూర్తి స్థాయి సానిటరీ ఇన్స్పెక్టర్ ను నియమించాలని పట్టుబట్టడం జరిగింది. విషయాన్ని దాటవేసి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి బిల్లులకు ఆమోదం తెలిపేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టుబట్టడంతో బీజేపీ సభ్యులు వాకౌట్ చేయటం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ నేటి మున్సిపల్ ఎజెండా లో అభివృద్ధి ఊసు లేదనీ కేవలం బిల్లుల మాట మాత్రమే ఉందని, పట్టణంలో చెత్త, డ్రైనేజీ సమస్య తీర్చడంలో కౌన్సిల్ విఫలం అయ్యిందని అన్నారు. గత 10 నెలలుగా విన్నవించినా చెత్త సమస్య జటిలం తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం కాకుండా బిల్లులు లేపడానికి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు ఉందని అన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ రెండు ములాఖాత్ చేసుకొని బిల్లులు ఆమోదం చేసుకుంటున్నాయని అన్నారు.

సిద్దిపేట సమగ్ర అభివృద్ధికి 12 డిమాండ్లు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిద్దిపేట జిల్లా ఫోరం బహిరంగ లేఖ



సిద్దిపేట, నవంబర్ 18: సిద్దిపేట జిల్లా సమగ్ర అభివృద్ధికి పెండింగ్‌లో ఉన్న సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా ఫోరం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేసింది. జిల్లా అభివృద్ధికి సంబంధించి ద్వాదశ అంశాలను ప్రస్తావిస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని ఫోరం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట కేంద్రంగా అన్ని ఉన్నత విద్యా కోర్సులతో కూడిన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించడంతో పాటు వెయ్యి పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన సిద్దిపేట మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా విస్తరించి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎనిమిది వరుసలుగా విస్తరించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా డ్రై పోర్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సుడా (గ్రాఖణూ)కు వెంటనే పాలకవర్గాన్ని నియమించి, అభివృద్ధి పనుల కోసం రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రం చుట్టూ నిర్మిస్తున్న రింగ్‌రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు.కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి చర్లపల్లి టెర్మినల్‌తో అనుసంధానం చేయాలని, జిల్లా కోర్టు భవన సముదాయాన్ని, జిల్లా పరిషత్ భవనాన్ని, బీసీ భవనాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫోరం అధ్యక్షుడు వంగ రామచంద్రారెడ్డి, సమన్వయకర్త తుమ్మనపల్లి శ్రీనివాసు మాట్లాడారు. కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాసు, గుండ్ల జనార్దన్, అమ్మాన చంద్రారెడ్డి, వీరారెడ్డి, బోయ రాములు, చొప్పదండి సుధాకర్, ముజఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్స్ ఫౌండేషన్, చేతన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు మెషిన్ లు, వెట్ గ్రైండర్ ల పంపిణి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త.. బుధ వారం

రోజు చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్ జన్మది నం సందర్భంగా మియాపూర్ లొ ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, చేతన ఫౌండేషన్ సౌజన్యంతో మహిళలకు ఉచిత ంగా కుట్టు మిషన్లను, వెట్ గ్రైండర్లను అందించారు, ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, డైరెక్టర్ దోనేపూడి రమాదేవి, డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ చింతల లీలా ప్రసాద్, చేతన ఫౌండేషన్ సభ్యులు మాధవి , రమణి , డి. వినోద్ చౌదరి, శ్రీకాంత్ చౌదరి, రావిళ్ల శ్రీను, కమలాకర్ రెడ్డి , వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు, ఎంపిక చేసిన మహిళల కు కుట్టు మిషన్లు మరియు వెట్ గ్రైండర్స్ అందించారు.

స్వామి దయానంద నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



హైదరాబాద్ నవంబర్ 18 (నీలగిరి వార్త);నాంపల్లిలోని స్వామి దయానంద నగర్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిసిసి కార్యదర్శి ఎస్ ధనరాజ్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకము నేడు ముఖ్యమంత్రి సిద్దిపేటలో ప్రారంభించు చున్నారు అని తెలిపినారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో



నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు.ఈ పథకం విజయ వంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఞూా పైన శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్టర్ అడిషనల్ కలెక్టర్, జి. రఘునందన్ సిపిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవన్ న్యూ సైన్స్ కాలేజ్ లోగణితంలో ఏఐ పాత్ర" అనే అంశముతో "నెంబర్ కార్నివాల్

హైదరాబాద్, నవంబర్ 18, హైదరాబాద్, నారాయణగూడలోని భవన్ న్యూ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో " గణితంలో ఏఐ పాత్ర" అనే అంశముతో "నెంబర్ కార్నివాల్ 2ఖ26"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు.
గణితశాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఞూ×) యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను, ఆధునిక విద్య, సమస్య పరిష్కారం, పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణలపై దాని పరివర్తనాత్మక ప్రభావాన్ని ఈ కార్యక్రమం హైలైట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. సాంకేతికత, సృజనాత్మకత, జట్టుకృషి మరియు ఆరోగ్యకరమైన పోటీ ద్వారా గణిత భావనలను అన్వేషించడానికి ఇది విద్యార్థులకు ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది.
ఈ కార్యక్రమానికి భవన్ న్యూ సైన్స్ కాలేజ్ ఛైర్మన్ డా. ఎస్. జై కిషన్, ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణారావు, ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఐ. జి. శ్యామ్ సుందర్, మరియు గౌరవ అతిథిగా డా. టి. శ్రీలత హాజరయ్యారు.
సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఛైర్మన్ డా. ఎస్. జై కిషన్, విభాగం యొక్క చొరవను ప్రశంసించారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత మరియు అభ్యాసం పట్ల అభిరుచిని పెంపొందించే వినూత్న విద్యా కార్యకలాపాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.
ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణారావు, సాంకేతిక పురోగతిలో గణితం యొక్క కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి మరియు భవిష్యత్ అవకాశాలకు సిద్ధం కావడానికి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను స్వీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
ప్రొఫెసర్ ఐ. జి. శ్యామ్ సుందర్ మరియు డా. టి. శ్రీలత అందించిన విజ్ఞానదాయకమైన అతిథి ఉపన్యాసాలు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గణితంలో ఏఐ (ఞూ×) యొక్క పెరుగుతున్న అనువర్తనాలు మరియు విద్య, పరిశోధన మరియు సమాజంపై దాని ప్రభావం గురించి వక్తలు తమ విలువైన దృక్కోణాలను పంచుకున్నారు. వారి ప్రసంగాలు గణితం మరియు ఆధునిక సాంకేతికత మధ్య ఉన్న అంతర్విభాగ సంబంధాన్ని అన్వేషించడానికి విద్యార్థులను ప్రేరేపించాయి.
ఈ కార్నివాల్లో ఛాలెంజ్ జోన్ కింద అనేక ఉత్తేజకరమైన మరియు మేధోపరంగా ప్రేరేపించే పోటీలు జరిగాయి. వీటిలో పీపీటీ ప్రజెంటేషన్లు, ఏఐ బ్యాటిల్, బ్లిట్జ్ మ్యాథ్స్, మ్యాథ్స్ ఫేస్-ఆఫ్ మరియు వివిధ సరదా గణిత కార్యకలాపాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలు విద్యార్థులకు వారి గణిత ప్రజ్ఞ, సాంకేతిక అవగాహన, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలు మరియు శీఘ్ర ఆలోచనా నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక అవకాశాన్ని అందించాయి.
ఈ కార్యక్రమం విద్యాభ్యాసాన్ని వినోదంతో



విజయవంతంగా మేళవించి, గణితాన్ని మరింత ఇంటరాక్టివ్గా, ఆసక్తికరంగా మరియు ఆనందదాయకంగా మార్చింది. ఇది విద్యార్థులను సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి అతీతంగా వెళ్ళడానికి మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో గణితం యొక్క విస్తరిస్తున్న పాత్రను గుర్తించడానికి కూడా ప్రోత్సహించింది.
ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించడానికి తమ అమూల్యమైన మద్దతు మరియు సహకారం అందించిన చైర్మన్, ప్రిన్సిపాల్, ముఖ్య అతిథి, గౌరవ అతిథి, అధ్యాపక బృందం, (శ్రీమతి బి. అలఖ్య, శ్రీమతి మెహ్రాజ్ సుల్తానా, శ్రీమతి జి. అరుణ, కుమారి డి. నవ్య) మరియు విద్యార్థి భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాలతో ముగిసింది.
నెంబర్ కార్నివాల్ 2ఖ26 వంటి కార్యక్రమాల ద్వారా, భవన్'స్ న్యూ సైన్స్ కాలేజ్ అనుభవపూర్వక అభ్యాసం, సాంకేతిక అవగాహన, ఆవిష్కరణ మరియు విద్యా నైపుణ్యం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది.

మునుగోడుకు నిధులివ్వకుంటే ఊరుకునేది లేదు

కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు.. మునుగోడుకు కనీసం రూ.500 కోట్లు ఇవ్వరా?

ఆంధ్ర కాంట్రాక్టర్ల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ప్రశ్నిస్తే పార్టీ క్రమశిక్షణ పేరుతో కట్టడి చేస్తారా?

సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

మునుగోడు: నీలగిరి వార్తా ప్రతినిధి నవంబర్ 18 :
సొంత పార్టీ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి అసంతృప్తి గళం వినిపించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పెన్షన్ పత్రాలను నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడ, నాంపల్లి, గట్టుప్పల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌కు రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నారని, ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతున్న మునుగోడు ప్రజల కోసం చెరువులు, కుంటల అభివృద్ధికి కనీసం రూ.500 కోట్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మునుగోడు ప్రజల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చేయూత పింఛన్ల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
నిధుల కేటాయింపులో వివక్ష ఎందుకు?
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా మునుగోడు నియోజకవర్గానికి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల కావడం లేదని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పుడు మునుగోడుకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం మునుగోడును ఎందుకు విస్మరిస్తోందని నిలదీశారు.
ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారం ఏది?
నల్లగొండ జిల్లాను దశాబ్దాలుగా వేధిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కలుషిత నీటితో ఇబ్బందులు పడుతుంటే చెరువులు, కుంటల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం కాకుండా మూడేళ్లు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడంతో నల్లగొండ జిల్లా రైతులకు సాగునీటి ఆశలు దూరమవుతున్నాయని పేర్కొన్నారు.



చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.
ప్రశ్నిస్తే క్రమశిక్షణ పేరుతో కట్టడా?
నియోజకవర్గ సమస్యలను పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని రాజగోపాల్‌రెడ్డి అన్నారు.అదృష్టం కలిసివచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. మరో రెండేళ్లు ఆరోగ్యంగా పదవిలో కొనసాగాలని ఆకాంక్షిస్తూనే, మునుగోడుకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజా సంక్షేమమే తనకు ముఖ్యమని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.